RNI NO : APTEL/2022/82921

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

మంగళవారం 17 మార్చి 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 277 | పేజీలు : 8 | వెల : 4/-


Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



## సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారు?'

- కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం చేస్తోంది
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారు
- నేను మాట్లాడిన తర్వాత రెండు రోజుల క్రితం లెటర్ రాశామని లెటర్ రిలీజ్ చేస్తున్నారు.

# దేశానికి దిక్సూచీగా తెలంగాణ

- విజన్-2047తో 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్ మ్యాప్
- ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన గవర్నర్ శివప్రతాప్ శుక్లా
- రైజింగ్ దిశగా అడుగులేస్తున్న తెలంగాణ
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం
- ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోంది



హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేవిధంగా బడ్జెట్ ఉంటుందని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్? సమావేశాలు ఇవాళ్టి నుంచి ప్రారంభమైన సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ శివప్రపాత్ శుక్లా సుదీర్ఘంగా ప్రసంగించారు. ఆయన స్పీచ్‌లో ముఖ్యాంశాలివే. ప్రజా కేంద్రీకృత పాలన అనేది ప్రభుత్వ విధానమని గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. విజన్-2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్ మ్యాప్ రూపొందించామన్నారు. తెలంగాణ తలసరి ఆదాయం రూ.4.18 లక్షలకు చేరిందన్న - మిగతా3లో



## మళ్లీ మమత vs సువేందు

- దీదీని ఓడించడమే లక్ష్యంగా!
- బీజేపీ ఫస్ట్ లిస్ట్ రిలీజ్
- మమతపై ఒత్తిడి పెంచేందుకు బీజేపీ స్కెచ్
- భవానీపుర్, నందిగ్రామ్ సీట్లు సువేందుకు కేటాయింపు
- 2021లో నందిగ్రామ్‌లో దీదీని ఓడించిన సువేందు
- టీఎంసీకి ప్రత్యామ్నాయంగా బీజేపీని జనంలోకి తీసుకెళ్లే వ్యూహం

## బంగాల్ సీఎస్‌పై ఈసీ వేటు

- హోంశాఖ కార్యదర్శి, డీజీపీ బదిలీ
- ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన గంటల్లోనే చర్యలు
- చీఫ్ సెక్రటరీగా దుష్యంత్ నరియాలా నియామకం
- హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా సంగమిత్ర ఘోష

## సొంత వాహనాలవైపే మొగ్గు

- ప్రయాణాల కోసం నెలకు ఎంత ఖర్చు చేస్తున్నారో తెలుసా?
- ఆటోలు, ట్యాక్సీల్లో 12 శాతం మంది ప్రయాణం
- తప్పని పరిస్థితుల్లో సొంత వాహనాలతో జేబులకు చిల్లు
- కుటుంబ ఆదాయంలో రోజువారీ ప్రయాణానికే ఎక్కువ ఖర్చు



హైదరాబాద్

హైదరాబాద్‌లో సగటు కుటుంబ ఆదాయం రూ.33,89 4గా ఉంది. ఇందులో ఒక వ్యక్తి కేవలం ప్రయాణాల కోసమే నెలకు రూ.1,500 నుంచి రూ.2000 వరకు ఖర్చు చేస్తున్నారు. నగరంలో ప్రజా రవాణా పూర్తి స్థాయిలో లేకపోవడం వల్ల కుటుంబ ఆదాయంలో గణనీయమైన భాగం రోజువారీ ప్రయాణ ఖర్చులకే ఉపయోగించాల్సి వస్తుంది. సగటున కుటుంబంలో నలుగురు సభ్యులు ఉంటారు. కానీ వీరిలో కేవలం 40.1 శాతం మాత్రమే సంపాదిస్తున్నారు. హైదరాబాద్? మెట్రోపాలిటన్? ఏరియాలో 2050 సమగ్ర మొబిలిటీ ప్లాన్?లో భాగంగా 'లీ అసోసియేట్స్'? నిర్వహించిన సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. హైదరాబాద్‌లోని నివాసాలు, రహదారులు, మెట్రో స్టేషన్లు, బస్సు ప్రయాణికులు, ఎంఎంటీఎస్ ప్రయాణికుల నుంచి సమాచారాన్ని సేకరించిన ఓ - మిగతా3లో

## వారిద్దరి కోసం బ్రిక్స్ అధ్యక్ష పదవి విలువను మోదీ తగ్గిస్తున్నారు

- భారత ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించిన కాంగ్రెస్
- పశ్చిమాసియా సంక్షోభంపై ప్రకటన విడుదల చేయకపోవడంపై మండిపాటు





## దేశంలో ముడి చమురు కొరత లేదు

- 'సరఫరా గొలుసు సజావుగా పనిచేస్తోంది'
- పెట్రోల్ బంకులు యథావిధిగా పనిచేస్తున్నాయి : కేంద్రం
- దేశంలో ముడి చమురు కొరతపై కీలక ప్రకటన చేసిన కేంద్ర సర్కార్
- భారత్‌లో తగినంత పరిమాణంలో ముడి చమురు అందుబాటులో ఉందని వెల్లడి



# ఈనెల 20న రాష్ట్ర బడ్జెట్

31 వరకు సమావేశాలు!

స్పీకర్ ఛాంబర్‌లో ముగిసిన బీఏసీ సమావేశం

ఈనెల 20న అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం

రేపు, ఎల్లుండి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

హైదరాబాద్

స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశం ముగిసింది. బీఏసీ సమావేశంలో భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, హరీశ్‌రావు, కేపీ వివేకానందగౌడ్, బీజేపీ పక్షనేత మహేశ్వర్‌రెడ్డి, అక్బరుద్దీన్ (ఎంఐఎం), కూనంనేని సాంబశివరావు (సీపీఐ) పాల్గొన్నారు. ఈ సమావేశంలో అసెంబ్లీ ఎన్ని రోజులు నిర్వహించాలనే విషయంపై చర్చించారు. ఈ నెల 20న అసెంబ్లీలో ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఈ నెల 23, 24, 25, 26 తేదీల్లో బడ్జెట్‌పై సాధారణ చర్చ, పద్దులపై చర్చ జరగనుంది. రేపు, ఎల్లుండి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. ఈ నెల 31 అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తుంది. ఆదివారాలు కూడా సమావేశాలు కొనసాగించాలని ఇతర పార్టీల అభిప్రాయం వ్యక్తం చేశాయి. ఉగాది, రంజాన్, శ్రీరామనవమి మినహా అన్ని రోజులు నడపాలని సభ్యులు విజ్ఞప్తి చేశారు. బీఏసీ సమావేశం అనంతరం కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. సభ్యులంతా సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎమ్మెల్యేలు మాట్లాడేలా మంత్రులు సమయం ఇవ్వాలని సూచించారు. - మిగతా3లో



## పూరి గుడిసెల్లో నివసించే వారికి గుడ్‌న్యూస్

- త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు
- ఈ నెలాఖరులో సర్వే
- నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే యోచనలో సర్కారు
- పూరి గుడిసెలపై సర్వే నిర్వహించనున్న ప్రభుత్వం
- గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చాలనే ఉద్దేశంతో సర్వే

మహాన్ న్యూస్

# కళారత్న నేషనల్ అవార్డ్“ అందుకున్న నక్క పోచ రాజయ్య ( నక్క రాజు)

**బహుజన సాహితీ వేత్తలను గుర్తించడమే మన బి.ఎస్.ఎ. లక్ష్యం**

**సౌత్ ఇండియా నేషనల్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ**

**తెలంగాణ అమర వీరుల త్యాగాలను చాటి చెప్పిన డా.దరువు ఎల్లన్న**

**జగిత్యాల జిల్లా :మర్చి 16:** బుగ్గారం మండల కేంద్రానికి చెందిన నక్క పోచ రాజయ్య (నక్క రాజు) ఆదివారం సాయంత్రం తిరుపతి లోని జి.ఎస్.కె.ఆర్. భవన్ లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా “కళారత్న నేషనల్ అవార్డ్“ అందుకున్నారు.బహుజన జాతీయవాది మాన్యశ్రీ కాన్షీరామ్ జయంతి సందర్భంగా తిరుపతిలో 18వ జాతీయ స్థాయి సాహితీ వేత్తల సదస్సు, అవార్డుల ప్రధానోత్సవ సభను బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు.దాదాపు గత రెండు దశాబ్దాలుగా నక్క పోచ రాజయ్య (నక్క రాజు)చేస్తున్న కళా ప్రదర్శనలు, ఆధ్యాత్మిక, ఉద్యమ కళా ప్రదర్శనలు, 24 గంటల నిర్విరామ గాన స్వరాభిషేకం, తెలంగాణ ఉద్యమ కారునిగా అందించిన ఉద్యమ కార్యక్రమాలు, నేటికి సమాజ హితం కోసం ఆయన చేస్తున్న ప్రజా అవగాహన కార్యక్రమాలను, సదస్సులను, యువత గంజాయి, డ్రగ్స్ లకు అలవాటు పడుతున్న నేపథ్యంలో వాటి నివారణ కోసం సదస్సులు, మహిళలకు, బాలికలకు భరోసా లాంటి కార్యక్రమాలను రూపొందించడం లాంటి అతని గొప్ప కలలను గుర్తించి ఈ “కళారత్న నేషనల్ అవార్డ్“ అందించడం జరిగిందని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ తెలిపారు.బహుజన సాహితీ వేత్తలను గుర్తించడమే మన బి.ఎస్.ఎ. లక్ష్యం అని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న దరువు ఎల్లన్న మాట్లాడుతూ ఈ తెలంగాణ అమర వీరుల త్యాగాలను చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుడుచ్చేరి తదితర రాష్ట్రాల డెలిగెట్స్ తో పాటు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన బహుజన సాహిత్య అకాడమీ ప్రతినిధులు, పలువురు ప్రముఖులతో పాటు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సలహాదారుల కమిటీ మెంబర్ డా.దరువు ఎల్లన్న, తెలంగాణ రాష్ట్ర కో - ఆర్డినేటర్



విష్ణు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కనుకుట్ల విజయ కుమార్, ప్రముఖ అంబేద్కరిస్ట్ ఉద్యమ నాయకులు మామిడిపల్లి బాపన్న, ప్రముఖ రచయిత, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్.డి.వెంకమ్మ, కేరళ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కళారాణి, తమిళనాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు పివి రాజేషన్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. ఎన్. వర ప్రసాద్ లతో పాటు వివిధ రాష్ట్రాల, జిల్లాల బాధ్యులు, జాతీయ అవార్డుల సెలెక్షన్ కమిటి సభ్యుడైన సేవా రత్న అవార్డు గ్రహీత, ప్రముఖ ఉద్యమ కారులు చుక్క గంగారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి  రాష్ట్ర జీూజ కార్యదర్శి బొడ్డు నర్సింలు యాదవ్

**మహాన్ న్యూస్,దుబ్బాక మర్చి 16:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా నిర్వహించిన “చలో అసెంబ్లీ ముట్టడి” కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర జీూజ కార్యదర్శి బొడ్డు నర్సింలు యాదవ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.రాష్ట్ర జీూజ అధ్యక్షుడు సర్వీ యాదయ్య గౌడ్‌తో కలిసి పాల్గొన్న ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు పెండింగ్ బిల్లుల విడుదలకు డిమాండ్ చేశారు.మాజీ సర్పంచులు 2023–24, 2024–25 సంవత్సరాల్లో అభివృద్ధి పనులు చేసిన బిల్లులు చెల్లించాలని, కేంద్రం నుంచి వచ్చిన గ్రామ పంచాయతీ నిధులను న్యాయంగా వాడాలని బొడ్డు నర్సింలు యాదవ్ డిమాండ్ చేశారు. నూతన సర్పంచులు, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు వచ్చిన నిధులను తీసుకునే పరిస్థితి వల్ల మాజీ సర్పంచులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, కొంతమంది కుటుంబాలు చెదిరిపోతున్నాయని, ఆత్మహత్యలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పెండింగ్ బిల్లులు రాకుండా అప్పులు, వడ్డీలు పెరిగి మాజీ సర్పంచులు



తలదాచుకునే పరిస్థితిలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. “ఇందిరమ్మ రాజ్యం అంటూ చెప్పుకునే ప్రభుత్వంలో మా న్యాయమైన డిమాండ్ చేస్తే అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయడం సరైనది కాదు” అని బొడ్డు నర్సింలు యాదవ్ తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ మంత్రి సీతక్కలు తక్షణం మా బిల్లులు చెల్లించి న్యాయం చేయాలని ఆయన కోరారు.వివిధ జిల్లాల్లో అరెస్ట్ చేసిన



మాజీ సర్పంచులను బేషరతుగా విడుదల చేయాలని, ఇలాంటి అరెస్టులతో మా గొంతును నొక్కడం ప్రజాపాలనకు విరుద్ధమని ఆయన హెచ్చరించారు. “మా బిల్లులు వెంటనే విడుదల చేయాలి, ఇలాంటి అరెస్టులకు మేము భయపడేది లేదు” అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర జీూజ ప్రధాన కార్యదర్శి రాపాక నాగయ్య, కార్యదర్శులు కేశబోయిన మల్లయ్య, మంగ నరసింహులు, మోడం విద్యాసాగర్ తదితరులు అరెస్టయ్యారు. మొత్తం ₹531 కోట్ల పెండింగ్ డ్యూస్‌ను విడుదల చేయాలని జీూజ డిమాండ్ చేస్తోంది.

# ఖానాపూర్ లో పలు దుకాణాలపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు.

**మహన్ న్యూస్ మార్చ్ 16( నిర్మల్ జిల్లా)** ఖానాపూర్. ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని పలు దుకాణాలపై విజిలెన్స్ పోలీసు అధికారులు సోమవారం నాడు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో భాగంగా గృహ అవసరాలకు వాడే సిలిండర్లను పలు హోటల్లు చికెన్ సెంటర్ల వాడుతున్నారని పక్కా సమాచారంతో దాడులు నిర్వహించారు. హోటళ్లపై చికెన్ సెంటర్ పై విజిలెన్స్ పోలీస్ అధికారులు దాడులు నిర్వహించారు. హోటల్ లలో చికెన్ సెంటర్ లలో 12 సిలిండలను స్వాధీనం చేసుకొని. హోటల్ లో చికెన్ సెంటర్లలో సిలిండర్లు వాడుతున్న పదిమందిపై కేసు నమోదు చేయడం జరిగిందని విజిలెన్స్ డిఎస్పి శేఖర్ రెడ్డి తెలిపారు. గృహ అవసరాల కోసం వాడే సిలిండర్లను కమర్షియల్ దుకాణాలలో ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో సి సి రోడ్డు పనులు ప్రారంభించిన గట్టు పల్లి సర్పంచ్ శంకరయ్య

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 16** గట్టు పల్లి గ్రామం లో ఈ రోజు సర్పంచ్ శంకరయ్య చేతుల మీదుగా సి సి రోడ్డు పనులు ప్రారంభం చేయడం జరిగింది. ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా వచ్చిన ఇరవై లక్ష ల రూపాయల నిధులతో గ్రామం లోని దళిత వాడలో సి సి రోడ్డు పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ శంకరయ్య తెలిపారు. మాజీ సర్పంచ్ కొర్పోల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామం లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు అభివృద్ధి పనులు చేయడం అభినందనీయం అని అన్నారు. గ్రామం లో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారం చేసే విదంగా సబితా ఇంద్రారెడ్డి సహకారం తో ముందుకు వెళ్తాము అని అన్నారు. ఉప సర్పంచ్ అంజియ్య యాదవ్ మాట్లాడుతూ కేంద్రం ఇచ్చే నిధులను గ్రామ అభివృద్ధి కి ఉపయోగ పడే విదంగా అధికారులతో వార్డు సభ్యులతో కలిసి పని చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సెక్రటరీ శిరీష మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ ఒకటవ వార్డు సభ్యులు ఎర్ర మహేందర్ మేకల వసంత శ్రీనివాస్ యాదవ్ మెకల బిక్షపతి యాదవ్ బట్టు నర్సింహా యాదవ్ బొల్లెపాక మంజుల శ్రీనివాస్ ఎర్ర సుశీల శేఖర్ ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్ కావలి ప్రవీణ్ యాదవ్ ఎర్ర



నర్సింహా గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మండల ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ



కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలంలో రంజాన్ మాసం సందర్భంగా రంజాన్   పండుగను పురస్కరించుకొని సీఎం రేవంత్ రెడ్డి కాను కాగా ఇచ్చే తోఫా మండల మైనారిటీ అధ్యక్షుడు యూసుఫ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు నసురుల్లాబాద్ 23. మైలారం 14. బొప్పస్పల్లి నాలుగు దుర్గి 34 బస్సువాయిపల్లి 12. కాంసెట్పల్లి 10. నెమలి 6. మిర్జాపూర్ 10. సంఘం అంకుల్ 4. బొమ్మన్దేవ్పల్లి .6 నాచుపల్లి  2. మొత్తం 125 .కిట్టులు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో మండల సదర్ నాయబు సదర్      మండల ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీరవ్వదించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



సోమవారం.చందర్లపాడు మండలం చందర్లపాడు గ్రామం లోని తునికపాటి గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు చందర్లపాడు గ్రామానికి చెందిన చెక్క రాధాకృష్ణ గారి  సోదరుడు వివాహా రిసెప్షన్ కార్యక్రమంలో మాజీ శాసనసభలు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు గారు, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ గారితో మరియు  పార్టీ నాయకులతో కలిసి పాల్గొని నూతన వధూవరుల ను అక్షింతలు వేసి ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



చందర్లపాడు గ్రామం లో గ్రామ సర్పంచ్ కస్తాల పున్నమ్మ గారి మనుమరాలి వివాహనంతరం వారి నివాసం లో మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పార్టీ నాయకుల తో కలసి వధూవరులను ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు..

## గవ్వల శంకర్ ఎఅ జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూన్న కర్నాటి




**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 16** నా తమ్ముడు నాకు అత్యంత సన్నిహితుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ  సభ్యుడు గవ్వల శంకర్  తమ్ముని జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తూ మీ అన్న కర్నాటి మనోహర్ నేను  తెలంగాణ పద్మశాలి సంఘం వైస్  చైర్ పర్సన్ మరియు మా మహేశ్వరం నియోజకవర్గం ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షునిగా నీ కు జన్మదిన శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేస్తున్న మీ పెద్దన్న మరియు నీవు పద్మశాలి సమాజానికి  నేత సమాజానికి చేనేత సమాజానికి సిద్దిపేట సమాజానికి కరీంనగర్ సమాజానికి యావత్తు తెలంగాణలో ఉన్నటువంటి 33  జిల్లాల సమాజానికి నీ యొక్క సేవలను విస్తరించి నీ యొక్క సేవలను  అందరికీ అందించాలని కోరుకుంటూ నీవు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నా పద్మశాలి జాతికి నా నేత జాతికి నా చేనేత జాతికి చేయూతనిస్తూ అందరిని ముందుకు నడిపించాలని మరియు  మన యొక్క నీలకంఠ సమాజాన్ని దేవాంగుల సమాజాన్ని పద్మశాలి సమాజంలోని అన్ని ఉపకులాలను ఒకే వేదికపై  తీసుకుపోయి  మేమందరము  మీరందరము మనమందరము   ఒకరికి ఒకరు సహకరించుకొని   ఒకరికి ఒకరు తోడుగా నీడగా  కడదాక నిలవాలని కోరుకుంటూ కర్నాటి కులము లేదు మతము లేదు చేనేత కార్మికుడు నేత కార్మికుడు  అందరిని కూడా ఒకటే వేదికపై ఒకే గొడుగు కిందికి  ఒకటే చోటికి ఒకటే  దగ్గరకు నేతా చేనేత హమ్ కిసి కు  ధోక నహి దేత అనే నినాదంతో ముందుకు  నడిపిస్తూ  మనమందరం నడుస్తూ భారతదేశంలో ఉన్నటువంటి అన్ని ఉపకులాలను ఒకే వేదికపై ఒకే గొడుగు కిందికి తీసుకురావాలని తీసుకువస్తామని వచ్చి తీరుతామని తెలియజేస్తూ మీ అన్న కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం, కన్నీళ్లు ఎక్కడో కష్టాలు ఎక్కడో కర్నాటి అక్కడ, కేఎంఆర్ అంటేనే కర్నాటి మనోహర్ ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్ దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్ మనోహర్ అనే నాలుగు అక్షరాలు మన్కో హర్ కర్నే వాలా హోతా హై మనోహర్ దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్ నాూూ

మహాన్ న్యూస్

# పొట్టి శ్రీరాములు జయంతి శుభాకాంక్షలు తెలియజేసిన కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 16** నేడు స్వర్గీయ అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జయంతి సందర్భంగా మరొక్కసారి అభినందనలు శుభాకాంక్షలు శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ వీరి యొక్క జననం, 16,3,1901, అని తెలిసి సంతోషిస్తున్నాను మద్రాస్ రెసిడెన్సి ఇండియా ప్రస్తుతం నెల్లూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం భారతదేశం, వీరి యొక్క మరణం, 15,12,1952, ఆ రోజున వీరు ఆంధ్ర రాష్ట్రం కోసం అమరులైనారు అప్పటికి వారి యొక్క వయసు 51 సంవత్సరం మద్రాస్ రాష్ట్రం భారతదేశంలో ప్రస్తుతం చెన్నై తమిళనాడు భారతదేశం వీరి మరణానికి కారణం ఉపవాస దీక్ష కారణంగా మరణం, వీరి యొక్క విశ్రాంత స్థలం చెన్నై , వీరి విద్య శానిటరీ ఇంజనీరింగ్ వృత్తులు ఇంజనీరింగ్ మరియు సామాజిక కార్యకర్తగా ప్రసిద్ధి చెందింది ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కోసం నిరాహార దీక్ష శీర్షిక ఆంధ్ర ప్రదేశ్ వ్యవస్థాపక పితామహుడు వీరి తల్లితండ్రులు గురువయ్య మరియు మహాలక్ష్మమ్మ మద్రాస్ రెసిడెన్సి నుండి తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కోరుతూ 1952లో శ్రీరాములు గారు చేసిన 58, రోజుల నిరాహారదీక్షకు అత్యంత ప్రసిద్ధి చెందారు ఈ నిరసన సమయంలో ఆయన మరణం విస్తృత అల్లర్లకు ప్రజల నిరసనలకు దారి తీసింది ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ గారు ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటును ప్రకటించడానికి దారితీసింది ఈ ఉద్యమం భారత దేశంలో భాష ప్రాతిపదిక రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు ఒక ఉదాహరణ గా నిలిచింది ప్రాంతీయ మరియు సామాజిక కారణాల పట్ల త్యాగం మరియు అంకిత భావానికి చిహ్నంగా శ్రీరాములు వారసత్వాన్ని ఆంధ్రప్రదేశ్ మరియు వెలుపల స్మరించుకుంటారు తొలినాళ్ల జీవితం శ్రీరాములు 1901 ఆధునిక ప్రకాశం జిల్లాలోని పడమటపల్లి నడికట్టు వారి పల్లి లో గురవయ్య లక్ష్మమ్మల దంపతులకు తెలుగు హిందు కుటుంబంలో జన్మించినాడు తరువాత ఈ ప్రాంతంలో కరువు పరిస్థితులు నెలకొనడంతో వీరి యొక్క కుటుంబం మద్రాస్ కుమారింది తరువాత ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు లో నివసించినారు ఆయన ఉన్నత పాఠశాల పూర్తిచేసి శానిటరీ ఇంజనీరింగ్ చదవడానికి ముంబైలోని విక్టోరియా జూబ్లీ టెక్నికల్ ఇన్స్టిట్యూట్ లో చేరారు కళాశాల విద్య తర్వాత శ్రీరాములు ముంబైలోని గ్రేట్ ఇండియన్ పెన్సిల్యులర్ రైల్వేలో చేరారు 1929లో శ్రీరాములు తన భార్య మరియు నవజాత శిశువును ఇద్దరిని కోల్పోయాడు రెండు సంవత్సరాల తరువాత తన ఉద్యోగానికి రాజీనామా చేసి భారత స్వాతంత్ర పోరాటంలో సేవ చేయడానికి గాంధీజీ యొక్క సబర్మతి ఆశ్రమంలో చేరాడు, 1,10,1953, లో కర్నూలు రాజధానిగా తెలుగు మాట్లాడే ఆంధ్ర రాష్ట్రం స్థాపించబడింది తరువాత తెలంగాణ అని పిలువబడే హైదరాబాద్ రాష్ట్రంలో తెలుగు మాట్లాడే జిల్లాలను ఆంధ్ర రాష్ట్రంలో కలిపి ఆంధ్రప్రదేశ్ గా ఏర్పాటు చేశారు హైదరాబాదు రాజధాని నగరం గా మారింది ఇది, 1,11,1956, లో ఏర్పడింది మరియు సంతోషకర విషయం 1984 నవంబర్ 1 రోజున నా యొక్క వివాహం మా యొక్క అత్తగారు పాపిరెడ్డిగూడెం గ్రామం కేశంపేట మండలం షాద్నగర్ ప్రక్కనే ఉన్నటువంటి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం 1984లో జరిగిందని నేను నా యొక్క డైరీలో సువర్ణ అక్షరముతో వ్రాసుకున్నాను ఇది నా తెలుగు సమాజానికి మరియు నా తెలంగాణ సమాజానికి నా మహేశ్వరం గ్రామ సమాజానికి నా మహేశ్వరం మండల సమాజానికి తెలియజేస్తా ఉన్నాను చెప్పడానికి సంతోషిస్తున్నారు మరియు అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జయంతి సందర్భంగా మరొకసారి వారికి అభినందనలు శుభాకాంక్షలు నివాళులు శ్రద్ధాంజలి ఘటిస్తూ మీ కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు, బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు మరియు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం, కష్టాలు ఎక్కడో కన్నీళ్లు ఎక్కడో కర్నాటి అక్కడ, కె ఎన్ ఆర్ అంటేనే కర్నాటి మనోహర్, ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్, మనోహర్ అనే నాలుగు అక్షరాలు, మన్కో హర్ కర్నే వాలా హోతా హై మనోహర్ దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్ నా



## సంయుక్తంగా బాచుపల్లి లోని చలివేంద్రమును ప్రారంభించిన కొలను కాంగ్రెస్.



**మ హన్ న్యూస్ మార్చ్ 16 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లి లోని ఎక్స్ రోడ్ వద్ద సంయుక్తంగా వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం, ఉచిత మజ్జిగ కేంద్రం ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కొలను హనుమంత రెడ్డి పాల్గొని ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో వి. 105 ఏ గవర్నర్ సముద్రాల కృష్ణమూర్తి, అల్లాడి మహేష్, కొలను వీరేందర్ రెడ్డి, కొల్లం రాజశేఖర్ రెడ్డి, కలను జీవన్ రెడ్డి, కొలను కృష్ణారెడ్డి, సంగమేశ్వర్, రాఘవేంద్ర, సుధాకర్, శ్రీకాంత్, శ్రీరాములు, ప్రభాకర్, వీరేష్, శ్రీనివాస్, నరేష్, కార్తీక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ..

## .గ్రామ అభివృద్ధి మా లక్ష్యం.

నాగర్ గూడ సర్పంచ్ బండ స్వరూప మహేందర్ గౌడ్...



**చేవెళ్ల, మార్చి 16,( మహాన్ న్యూస్ )** షాబాద్ మండలం నాగర్ గూడ గ్రామంలోని హెచ్ఎండిఏ ద్వారా 20 లక్షల రూపాయలతో సిసి రోడ్ పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి మేము ఎప్పుడు వెన్నంటే ఉంటాం గ్రామాన్ని అభివృద్ధి చేసి దిశలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు ప్రక్రియ రెండో విడతలో ఇండ్లు లేనివారికి ఇండ్లు కేటాయిస్తామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా పెట్టుకొని మేము పనిచేస్తా ఉన్నాం. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ సేవలందిస్తాం. ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులే కాకుండా పరోక్షంగా కూడా మేము నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధి తోడ్పడతాం. అనంతరం నాగర్ గూడ బస్టాండ్ లోని బండ కిట్టు గౌడ్ సొంత నిధులతో ప్రజల దాహాన్ని తీర్చడం కోసం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోని మైపాల్, అప్సర్,ఈదుల కృష్ణ గౌడ్, ముక్తార్ పరమేష్, గోపాల్ రెడ్డి, వడ్డే జంగయ్య, తిరుమలయ్య, రావుల లింగయ్య, శ్రీనివాస్ యాదవ్, నవీన్,బండ శ్రీకాంత్ గౌడ్, బోటి గారి పవన్ కుమార్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు ఉద్దండులు కలిసిన శుభవేళ అరుదైన సన్నివేశాన్ని మీ ముందు చూపుతున్న కర్నాటి



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** భారతదేశానికి ఉపరాష్ట్రపతిగా ఉన్నత పదవులు నిర్వహించి ప్రపంచ దేశాలనే శాసించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంతో పేరు ప్రఖ్యాతలు తెచ్చినటువంటి మేధావి వాక్యాత్రుడు గౌరవనీయులు ముప్పవరపు వెంకయ్య నాయుడు గారు మరియు మా బీసీ బిడ్డ మా ప్రాంత బిడ్డ మా గ్రామ బిడ్డ మా మండల బిడ్డ మా మండల వాసి మా మండల అల్లుడు గా పేరుగాంచిన అన్న తుళ్ల దేవేందర్ గౌడ్ గారు వీరిద్దరి కలయిక చాలా అరుదు ఈ యొక్క ఫోటో నాకు ఈరోజు గూగుల్ లో సెర్చింగ్ చేయడం వలన లభించింది మీ ముందు కొన్ని విషయాలు పంచుకుందామని మీయొక్క కర్నాటి మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు అభివృద్ధి ప్రదాత విశ్వ నగర విజేత అయినటువంటి స్వర్గీయ ఎన్ టి రామారావు గారి అల్లుడుగా మరియు ఎన్టీ రామారావు గారి తమ్ముడిగా నేను కర్నాటి మనోహర్ మహేశ్వరం నాకు కూడా అల్లుడుగా అభినందిస్తున్నాను మరియు ముఖ్య ఉద్దేశం ఏమిటి అనగా దేవేందర్ గౌడ్ అన్నగారి యొక్క పుట్టినరోజు ఈనెల అనగా తేదీ, 18,3,2026, రోజున వారి యొక్క పుట్టినరోజు ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటూ దేవేందర్ గౌడ్ అన్న గారి అభిమానిగా స్వర్గీయ ఎన్ టి రామారావు గారి యొక్క తమ్మునిగా అన్నగారి యొక్క జన్మదినములు గుర్తుండిపోయేలా నిర్వహించాలని కోరుకుంటూ మీ కర్నాటి మరియు అన్నగారు మా ప్రాంత వాసి మా మండల వాసి మా జిల్లా వాసి అన్నగారి యొక్క రాజకీయ ప్రస్థానం అన్నగారికి ఇటుక బట్టీలు ఉండిన సమయంలో నేను అన్నగారి ఆయిల్ ఇంజన్ ను రిపేరింగ్ చేసేవాడిని అన్నగారికి నాకు అభినాభావ సంబంధాలు ఉన్నాయని చెప్పడానికి హర్షిస్తున్నాను గర్విస్తున్నాను సంతోషిస్తున్నాను ఆనందం వ్యక్తపరుస్తా ఉన్నాను మరి అన్నగారి యొక్క పుట్టినరోజును మీరంతా మేమంతా మనమంతా ఈ జగమంతా మన బీసీ సమాజమంతా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందినటువంటి రాజకీయ నాయకులే కాకుండా అశేష ప్రజానీకం రావాలని కోరుకుంటూ దేవేందర్ గౌడ్ అన్నగారి యొక్క అభిమానులు అందరు కూడా హాజరై అన్నగారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయాలని కోరుకుంటూ మీ కర్నాటి మరియు అన్నగారి వలన అన్నగారి యొక్క పట్టుదల వలన అన్నగారు అప్పుడు రెవెన్యూ శాఖ మాత్యులుగా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఒక ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ గానీ ఒక ఔటర్ రింగ్ రోడ్డు కానీ ఒక ఫ్యాబ్సిటీ గాని ఒక హార్డ్వేర్ పార్కు గాని అన్నగారు అప్పటి ముఖ్యమంత్రివర్యులు విశ్వ నగర విజేత గౌరవ చంద్రబాబు నాయుడు గారితో వీటన్నింటికీ శంకుస్థాపన చేయించడం జరిగింది మరి ఇప్పుడు మన మహేశ్వరం మండలం కానీ మహేశ్వరం గ్రామం కానీ ప్రపంచ స్థాయి దిగ్గజాలు ప్రపంచ స్థాయి పరిశ్రమలను నెలకొల్పి మొదలు వందల మందితో ప్రారంభమైన ఈ యొక్క పారిశ్రామిక వాడ ఇప్పుడు లక్షల్లో కోట్లల్లో ఇక్కడ కార్మికులు పనిచేస్తున్నందుకు సంతోషిస్తున్నాను మరియు ఇంత ఘన చరిత్ర కలిగిన నా బీసీ బిడ్డ నా గీత బిడ్డ గీత నేత అంటే నేను నేతను నా అన్న గీత గీత నేతదోనో మిలీతో ఔర్ కుచ్ హోతా మరియు అన్నగారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్నగారు మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ మొన్న నాతో ఒక ముచ్చట చెప్పిన అన్నగారు శివ గంగ వద్ద రెండు ఎకరముల భూమి నేను కొంటాను ఆ యొక్క దేవాలయానికి నేను ప్రతిరోజు అక్కడ అన్నదానం చేసి ఒక 500 మంది నుండి 1000 మంది వరకు అన్నదానం చేస్తానని నాతో అన్న గారు చెప్పిన మాటలు నా చెవిలో మారుమోగుతున్నాయి అన్నగారు మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ నిన్ను అభిమానించే మీ యొక్క ప్రియ శిష్యుడు కర్నాటి మనోహర్ మహేశ్వరం ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం, మరియు మహేశ్వరం నియోజకవర్గం ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి

## విట్టోలి గ్రామ పంచాయతీ అంగన్వాడి నూతన భవనం నిర్మాణం ప్రొసీడింగ్ కాపీ అందజేసిన మాజీ ఎమ్మెల్యే.



**మహన్ న్యూస్ మార్చ్ 16 నిర్మల్ జిల్లా.**ముధోల్ నియోజకవర్గం . విట్టోలి తండా గ్రామపంచాయతీ నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం కోసం 20 లక్షలు నూతన అంగన్వాడీ భవన నిర్మాణం కోసం 12 లక్షలు. 32 లక్షల రూపాయల ప్రొసీడింగ్ కాపీలను సోమవారం నాడు మాజీ ఎమ్మెల్యే జి విఠల్ రెడ్డి గ్రామ సర్పంచ్ గ్రామస్తుల చేతుల మీదుగా అందజేశారు. గ్రామపంచాయతీ నూతన భవనం కోసం అంగన్వాడి నూతన భవనం కోసం నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు . ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి విఠల్ రెడ్డి కి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విట్టోలి తండా సర్పంచ్ జయశ్రీ కాంతారావు. నాయక్ రఘునాథ్ కారోబారి రామారావు మాజీ ఉపసర్పంచ్ బాబు శంకర్. జాదవ్ విశ్వనాథ్. జాదవ్ రంగారావు. జయవంతరావు మరియు కుంటాల మాజీ సర్పంచ్ వెంకటేష్ సీనియర్ నాయకులు లక్ష్మణ్ పలువురు పాల్గొన్నారు.

## బిజెపి క్రియాశీల నాయకుల ధన్యవాదములు,...

మాజీ బిజెపి కార్పొరేటర్ రావుల శేషగిరి గాజులరామారం.



**మ హన్ న్యూస్ 16 మార్చ్, మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** మాజీ బిజెపి గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కో కన్వీనర్ గా నియమితులైన సందర్భమున వారికి ప్రత్యేకంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేసిన వివిధ ఓదాలలో ఉన్న క్రియాశీల నాయకులు. , రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షురాలు శ్రీ మూగ జయశ్రీ, జిల్లా ఉపాధ్యక్షులు బక శంకర్ రెడ్డి, గరిగ శేఖర్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, రచ్చ చక్రధర్, డివిజన్ అధ్యక్షులు కేశవ యాదవ్, సత్యనారాయణ తదితరులు. ..

## అంగన్వాడీ టీచర్ల అక్రమ అరెస్టులు ఖండించారు.

సిఐటియు జిల్లా కోశాధికారి జి భాస్కర్



**మహాన్ న్యూస్, దుబ్బాక, మర్చి 16:** అంగన్వాడి టీచర్లు ఆయాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చలో హైదరాబాద్ నిర్వహిస్తున్న సందర్భంగా సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలో అంగన్వాడి టీచర్లను అక్రమంగా అరెస్టు చేయడానికి సిఐటియు జిల్లా కోశాధికారి జి భాస్కర్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ గత 50 సం॥ల నుండి పేద ప్రజలకు సేవలందిస్తున్నారు. నేటికీ వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ వీరి సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశారనీ, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ట్ పార్టీ మేనిఫెస్టోలో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్లకు రూ. 18,000/- ల వేతనం పెంచుతామని,పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని హామీనిచ్చి నేటికి వేతనాలు పెంచలేదనీ విమర్శించారు.24 రోజుల సమ్మె వేతనాలు, డైర్మెంట్ బెనిఫిట్స్, మిని టీచర్స్ ఎరియర్స్, పిఆర్సి ఎరియర్స్ తదితర డబ్బులు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉండడం వల్ల అంగన్వాడీ ఉద్యోగులు ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారనీ తెలిపారు.ఖాళీ పోస్టుల భర్తీ తదితర సమస్యలు పెండింగ్లో ఉన్నాయనీ వీటన్నింటినీ పరిష్కరించే విధంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎన్ఐపి-2020 చట్టాన్ని కూడా వ్యతిరేకిస్తూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో తెచ్చిన 2026 ఎడ్యుకేషన్ పాలసీని సవరించాలని,మార్చి 16 నుండి అంగన్వాడీ కేంద్రాలకు ఒకపూట బడిని నిర్ణయించాలి.మే 1 నుండి 31 వరకు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్లకు ఇద్దరికి ఒకేసారి మే నెలంతా సెలవులు అమలు చేయాలనీ,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్లకు గ్రాట్యుటీ చెల్లించాలనీ.రిటైర్మెంట్ బెనిఫిట్ అంగన్వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, హెల్పర్లకు రూ.1 లక్ష వెంటనే చెల్లించాలనీ,ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పెన్షన్ అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి ఎఫ్ఆర్ఎస్ ను రద్దు చేయాలనీ కోరారు.ప్రైమరీ పిఎంశ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మ,విజయలక్ష్మి, యశోద, సుజాత,రత్న, నాయకులు వీణ.సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

# ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రతి పల్లె అభివృద్ధి పథంలో పయనిస్తుంది

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**మొండోని రాయి తాండలో నూతన రేషన్ దుకాణం ప్రారంభం**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

**మహాన్ న్యూస్ మార్చి 16:** ప్రజా పాలనలో ప్రతి గ్రామం, ప్రతి తండా సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని మొండోని రాయి తండాలో నూతనంగా మంజూరైన రేషన్ దుకాణాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అందులో భాగంగానే ప్రజల ముంగిటకే రేషన్ సరుకులను అందించేందుకు ఈ నూతన దుకాణాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ముఖ్యంగా ఈ గ్రామ ప్రజలు చుట్టూ ఉన్న గ్రామాలకు వెళ్లి రేషన్ తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొనడంతో వారి సమస్యను సర్పంచ్ తేజ్య నాయక్, మరికొంత మంది నేతలు తన దృష్టికి తీసుకురావడం జరిగిందని, వెంటనే సమస్య పరిష్కారానికి తండాలోనే రేషన్ తీసుకునే విధంగా నూతన రేషన్ దుకాణాన్ని మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశంను ఉపయోగించుకోవాలని సూచించారు. తండా పేరు మార్చాలి : గ్రామస్తులు ఎమ్మెల్యే కు విన్నతి మొడోని రాయి తండా గా ఉన్న తమ ఊరి పేరుతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే కు వివరించారు. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్తులంతా కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేసుకొని తమరికి విన్నపిస్తున్నామని గ్రామస్తులు ఎమ్మెల్యేకు వివరించారు.తమ గ్రామాన్ని 'లక్ష్మి నగర్ తండా'గా పేరు మార్చాలని గ్రామస్తులు చేసిన విన్నపంపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ, అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం సర్పంచ్ తేజ్య నాయక్ మాట్లాడుతూ.. నియోజకవర్గ సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. గ్రామంలో ఇప్పటికే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, వీటికి ఎమ్మెల్యే పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. గతంలో రేషన్



సరుకుల కోసం మైళ్ల దూరం వెళ్లి గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగానే స్పందించి, వెంటనే కొత్త రేషన్ షాపు మంజూరు చేయించినందుకు సర్పంచ్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బుజ్జిబాబు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మాజీ సర్పంచ్ రవి, మల్లారెడ్డి, కిషన్ నగర్ సర్పంచ్ నర్సమ్మ నరసింహ, చించుడు సర్పంచ్ శ్రీనివాస్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు శీను నాయక్, గ్రామ పెద్దలు కుమార్, శంకర్, నరేష్, సూర్య, వినోద్, రమేష్, వెంకటేష్, మోహన్, పార్టీ నేతలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బంగాల్ సీఎస్‌పై ఈసీ వేటు

బంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్ర పరిపాలనలో కీలక మార్పులు చేపట్టింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన కొన్ని గంటల్లోనే రాష్ట్ర ప్రభుత్వంలోని పలువురు కీలక సీనియర్ అధికారులను పదవుల నుంచి తప్పిస్తూ కొత్త నియామకాలు ప్రకటించింది. స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలనే ఉద్దేశంతో ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది.

మార్చి 15 తేదీన కోల్‌కతాలోని రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి ఎన్నికల సంఘం ఒక లేఖ పంపింది. ఆ లేఖలో బంగాల్? అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన అనంతరం, ఆ బదిలీలు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొంది. ఆదేశాల ప్రకారం 1993 బ్యాచ్ ఐఏఎస్ అధికారి దుష్యంత్ నరియాలాను రాష్ట్ర ప్రభుత్వ కొత్త చీఫ్ సెక్రటరీగా నియమించాలని తెలిపింది. ఇప్పటి వరకు ఆ బాధ్యతలు నిర్వహిస్తున్న నందిని చక్రబర్తిని ఆ పదవి నుంచి తప్పించింది. ఎన్నికలు పూర్తయ్యే వరకు ఆమెను ఎలాంటి ఎన్నికలకు సంబంధించిన బాధ్యతల్లోనూ నియమించకూడదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. అదే విధంగా మరో కీలక మార్పుగా 1997 బ్యాచ్ ఐఏఎస్ అధికారి సంఘమిత్ర ఘోష్‌ను రాష్ట్ర హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించింది. ఈ నియామకాలు వెంటనే అమలులోకి తీసుకురావాలని ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎన్నికల సంఘం కార్యదర్శి సుజీత్ కుమార్ మిశ్రా సంతకంతో జారీ చేసిన ఆదేశాల్లో ఈ మార్పులను వెంటనే అమలు చేయాలని స్పష్టంగా పేర్కొన్నారు. కొత్తగా నియమితులైన అధికారులు తమ బాధ్యతలు స్వీకరించినట్లు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం మధ్యాహ్నం 3 గంటల లోపు నివేదిక సమర్పించాలని కూడా సూచించింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వస్తుంది. ఆ తరువాత రాష్ట్ర పరిపాలనా వ్యవస్థపై ఎన్నికల సంఘం నేరుగా పర్యవేక్షణ చేపడుతుంది. తాజాగా బంగాల్ డీజీపీని మార్చింది.

## ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో సి సి రోడ్డు పనులు ప్రారంభించిన గట్టు పల్లి సర్పంచ్ శంకరయ్య



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 16** గట్టు పల్లి గ్రామం లో ఈ రోజు సర్పంచ్ శంకరయ్య చేతుల మీదుగా సి సి రోడ్డు పనులు ప్రారంభం చేయడం జరిగింది. ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా వచ్చిన ఇరవై లక్ష ల రూపాయల నిధులతో గ్రామం లోని 7 వార్డులో సి సి రోడ్డు పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ శంకరయ్య తెలిపారు. మాజీ సర్పంచ్ కొర్పోల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామం లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు అభివృద్ధి పనులు చేయడం అభినందనీయం అని అన్నారు. గ్రామం లో ఉన్న సమస్యలను క్కొక్కటిగా పరిష్కారం చేసే విదంగా సబితా ఇంద్రారెడ్డి సహకారం తో ముందుకు వెళ్తాము అని అన్నారు. ఉప సర్పంచ్ అంజియ్య యాదవ్ మాట్లాడుతూ కేంద్రం ఇచ్చే నిధులను గ్రామ అభివృద్ధి కి ఉపయోగ పడే విదంగా అధికారులతో వార్డు సభ్యులతో కలిసి పని చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సెక్రటరీ శిరీష మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ ఒకటవ వార్డు సభ్యులు ఎర్ర మహేందర్ మేకల వసంత నర్సింహా యాదవ్ బొల్లెపాక మంజుల శ్రీనివాస్ ఎర్ర సుశీల శేఖర్ ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్ కావలి ప్రవీణ్ యాదవ్ ఎర్ర నర్సింహా గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# దేశంలో ముడి చమురు కొరత లేదు

దేశంలో ముడి చమురు కొరత లేదని కేంద్రం స్పష్టం చేసింది. భారతదేశం అంతటా ఇంధన సరఫరా స్థిరంగా ఉందని పేర్కొంది. ముడి చమురు తగినంత పరిమాణంలో అందుబాటులో ఉందని, అన్ని శుద్ధి కర్మాగారాలు వాటి అత్యధిక సామర్థ్యంతో పనిచేస్తున్నాయని స్పష్టం చేసింది. ఈ మేరకు పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ వెల్లడించారు. "దేశంలో తగినంత పరిమాణంలో ముడి చమురు అందుబాటులో ఉంది. అన్ని శుద్ధి కర్మాగారాలు అత్యధిక సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. దేశంలో పెట్రోల్ పంపులు సాధారణంగా పనిచేస్తున్నాయి. ఎక్కడా పెట్రోల్, డీజిల్ కొరత ఉన్నట్లు నివేదికలు రాలేదు." అని సుజాత శర్మ తెలిపారు. దేశంలో ఇంధన లభ్యతకు సంబంధించి కొన్ని ప్రాంతాలలో ఆందోళనల నేపథ్యంలో ఈ మేరకు ఆమె వివరణ ఇచ్చారు.

**'సరఫరా గొలుసు సజావుగా పనిచేస్తోంది'**

పెట్రోలియం సరఫరా గొలుసు సజావుగా పనిచేస్తోందని పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ అధికారులు స్పష్టం చేశారు. పెట్రోల్, డీజిల్ పంపిణీలో ఎటువంటి అంతరాయం లేదని పేర్కొన్నారు. రిటైల్ అవుట్‌లెట్‌లో ఇంధనం నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా చమురు మార్కెటింగ్ కంపెనీలు సరఫరా పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నాయని వెల్లడించారు.

**ముంద్రా పోర్టుకు చేరుకోనున్న నౌకలు**

మరోవైపు, శివాలిక్ నౌకలో ఎల్పీజీ క్యారియర్‌ను తీసుకొస్తున్నామని కేంద్ర షిప్పింగ్ మంత్రిత్వ శాఖ అధికారి రాజేశ్ కుమార్ సిన్హా తెలిపారు. ఆ నౌకను త్వరలోనే గుజరాత్‌లోని ముంద్రా ఓడరేవులో డాకింగ్ చేయనున్నట్లు చెప్పారు. "పర్షియన్ గల్ఫ్ నుంచి హర్ముజ్ జలసంధిని దాటి



శివాలిక్ ఎల్పీజీ క్యారియర్ ఈ రోజు (సోమవారం) సాయంత్రానికి ముంద్రా పోర్టుకు చేరుకుంటుంది. ఆ నౌక రాకముందే సరుకును విడుదల చేయడంలో ఎటువంటి ఆలస్యం జరగకుండా డాక్యుమెంటేషన్, ప్రాధాన్యత బెర్తింగ్ వంటి వాటిని ఓడరేవులో ఏర్పాటు చేశాం." అని రాజేశ్ సిన్హా స్పష్టం చేశారు.

"పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలోని అందరూ భారతీయ నావికులు సురక్షితంగా ఉన్నారు. గత 24 గంటల్లో ఎటువంటి దుర్ఘటన జరగలేదు. మేము వారి పరిస్థితిపై నిరంతరం నిఘా ఉంచాం. ప్రతి నౌక, అందులోని సిబ్బందితో సంప్రదింపులు జరుపుతున్నాం. 22 భారతీయ జెండా కలిగిన నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోని హర్మూజ్ జలసంధికి పశ్చిమాన ఉన్నాయి. ఆ నౌకల్లో 611 మంది భారతీయ నావికులు ఉన్నారు. మార్చి 14న యూఏఈ నుంచి బయలుదేరిన భారత జెండా ఉన్న నౌక జాగ్ లాడ్కి దాదాపు 81,000 టన్నుల ముర్బన్ ముడి చమురును మోసుకొస్తోంది. అది భారత్‌వైపునకు సురక్షితంగా ప్రయాణిస్తోంది. ఆ నౌకలో ఉన్న భారతీయ నావికులందరూ సేఫ్‌గా ఉన్నారు. వారు మంగళవారం ముంద్రా పోర్టుకు చేరుకుంటారు." అని రాజేశ్ సిన్హా పేర్కొన్నారు.

**దేశానికి తిరిగొచ్చిన 2,20,000 మంది భారతీయులు**

యూఏఈ, సౌదీ అరేబియా, ఒమన్, ఖతార్‌తో సహా వివిధ గల్ఫ్ దేశాల నుంచి 45 విమానాలు సోమవారం భారత్?లోని వివిధ విమానాశ్రయాలకు చేరుకోనున్నాయని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సీమ్ మహాజన్ తెలిపారు. పశ్చిమాసియాలో యుద్ధం మొదలైన ఫిబ్రవరి 28 నుంచి ఇప్పటివరకు సుమారు 2,20,000 మంది భారతీయులను స్వదేశానికి తీసుకొచ్చామని పేర్కొన్నారు. ఖతార్ గగనతలం పాక్షికంగా తిరిగి తెరుచుకోవడంతో అక్కడి నుంచి విమానాలు భారత్‌కు నడుస్తున్నాయని వెల్లడించారు. సోమవారం, మంగళవారం నాడు ఖతార్ నుంచి మూడు విమానాలు భారత్‌కు చేరుకుంటాయని స్పష్టం చేశారు. "మార్చి 13న ఒమన్‌లోని సోహార్ నగరంలో జరిగిన ఒక దాడిలో దురదృష్టవశాత్తు ఇద్దరు భారతీయ పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మస్కట్‌లోని ఇండియన్ ఎంబసీ మృతుల కుటుంబాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. ఒమన్ అధికారులతో టచ్‌లో ఉంది. మృతుల భౌతిక కాయాలను త్వరలోనే భారత్‌కు తరలించే అవకాశం ఉంది. ఇరాన్ నుంచి దాదాపు 90 మంది భారతీయులు భూ సరిహద్దు ద్వారా అజర్‌బైజాన్‌లోకి ప్రవేశించారు. అలాగే 550 మంది భారతీయ పౌరులు భూ సరిహద్దు మార్గం ద్వారా అర్మేనియాలోకి ప్రవేశించారు." అని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి అసీమ్ మహాజన్ పేర్కొన్నారు.

## రాష్ట్రం లో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో పనితీరుపై ఆందోళన.....

**(జాతీయ మానవ హక్కుల మరియు నేర నియంత్రణ సంస్థ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్,**



**మహాన్ న్యూస్ ,షాద్ నగర్ ప్రతినిధి, మార్చి 16:** తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో సంస్థ పనితీరుకు సంబంధించి పలు సమస్యలు ఉన్నాయని సంస్థకు చెందిన కొందరు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు మానవ హక్కులను పరిరక్షించడం బాధితులకు సహాయం చేయడం సమాజంలో నేరాలను నియంత్రించడం వంటి మహత్తర లక్ష్యాలతో ఈ సంస్థ స్థాపించబడినప్పటికీ తెలంగాణలో ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదని యన పేర్కొన్నారు సంస్థ అభివృద్ధి కోసం నిజాయితీగా పనిచేసిన పలువురు క్రియాశీల సభ్యులకు తగిన గుర్తింపు లేకపోవడంతో వారు నిరాశకు గురవుతున్నారని లిపారు రాష్ట్ర స్థాయి నాయకత్వం సంస్థను బలోపేతం చేయడం ప్రజా సమస్యలు మరియు మానవ హక్కుల అంశాలపై చురుకుగా స్పందించడం వంటి విషయాల్లో తగిన చొరవ చూపడం లేదని ఆరోపించారు సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ అవి సంస్థ అసలు లక్ష్యాలు బాధ్యతలపై సరైన దృష్టి పెట్టడం లేదని ఈ పరిస్థితుల వల్ల తెలంగాణలో సంస్థ యొక్క అసలు ఉద్దేశ్యం బలహీనపడుతోందని నిబద్ధత కలిగిన సభ్యులు భావిస్తున్నారని చెప్పారు ఈ నేపథ్యంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో జాతీయ నాయకత్వం తెలంగాణలో ప్రస్తుత పరిస్థితులను సమీక్షించి సంస్థ పారదర్శకంగా బాధ్యతతో నిబద్ధతతో పనిచేసేలా తగిన చర్యలు తీసుకోవాలని ప్రెస్ మీట్ ద్వారా విజ్ఞప్తి చేశారు అయితే తమ ఉద్దేశ్యం ఎవరినీ వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకోవడం కాదని సంస్థను బలోపేతం చేసి అది నిజంగా ప్రజలకు సేవ చేస్తూ మానవ హక్కులను రక్షించేలా చేయడమే తమ లక్ష్యమని వారు స్పష్టం చేశారు.

## నందిగామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి వేడుకలు.



ఎన్టీఆర్ జిల్లా నందిగామ మహాన్ న్యూస్ ఇంచార్జ్ నందిగామ నియోజకవర్గం పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రివర్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయవాడ వెస్ట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెల్లంపల్లి శ్రీనివాసరావు మాజీ శాసనసభ్యులు నందిగామ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు పొట్టి శ్రీరాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు అమరజీవి పొట్టి శ్రీరాములు గారు ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి తెలుగువారికి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు 51 రోజుల అరమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మ బలిదానం ద్వారా తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటుకు కృషి చేశారని కొనియాడారు. పొట్టి శ్రీరాములు అమరజీవని ఆయన త్యాగం మరువలేనిదని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నంతకాలం ఆయన పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నందిగామ పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు

## దూలపల్లి డివిజన్లోని మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరైన వివిధ పార్టీల నాయకులు.



**మ హన్ న్యూస్ మార్చి 16 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్రా రవీందర్ గౌడ్.** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని దూలపల్లి లో గల శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి ఆలయ కమిటీ ఆహ్వాన మేరకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్, .. కుత్బుల్లాపూర్ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కొలను హనుమంత రెడ్డి, . . బి.ఆర్.ఎస్ మాజీ కార్పొరేటర్ శ్రీ షంబిపూర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రియాశీల నాయకులు మాట్లాడుతూ మల్లికార్జున స్వామి ఆశీస్సులు, కృపా కటాక్షములు, ఆయురారోగ్యములు, సుఖశాంతులతో ప్రజలందరూ సుఖసంతోషాలుగా ఉండాలని ఆకాంక్షించారు నాయకులు. . అనంతరము ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ను, , శ్రీ కొలను హనుమంతు రెడ్డిని, బి ఆర్ ఎస్ నాయకులు శంబిపూర్ కృష్ణను శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, క్రియాశీల నాయకులు, వివిధ పార్టీల మహిళా నాయకురాలు, క్రియాశీల మహిళా నాయకురాలు, భక్తులు, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551